ఇవేం బిల్లులు ?

- చేసిన పనులకు తక్కువ డబ్బులు వచ్చాయి
- అల్లాదుర్గం ఎంపీపీ సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆవేదన


ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సభ్యులు

అల్లాదుర్గం(మెదక్): మన ఊరు – మన బడి పనులు చేస్తే లక్షా రూపాయల వరకు అడ్వాన్స్ తీసుకోవచ్చన్నారు. కానీ చేసిన పనులకు ఆలస్యంగా తక్కువ బిల్లులతో వచ్చాయని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అల్లాదుర్గం ఎంపీపీ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ అధ్యక్షుడు అనిల్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు రంజిత్, బేతయ్య, ఎంపీటీసీ దశరథ్ మాట్లాడుతూ.. చిల్వెర ప్రాథమిక పాఠశాల, అల్లాదుర్గం బాలికల పాఠశాల, కాయిదంపల్లి ప్రాథమిక పాఠశాలలో మన ఊరు – మన బడి పనులు చేస్తే బిల్లులు తక్కువ రావడంతో నష్టాల పాలైనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూత్రశాలలకు రూ.9 లక్షలు మంజూరు అయ్యాయని, కానీ రూ.5 లక్షల బిల్లులు మాత్రమే వచ్చినట్లు సర్పంచ్ బేతయ్య చెప్పారు. చిల్వెర ప్రాథమిక పాఠశాలలో రూ.2 లక్షల 20 వేల పని చేస్తే లక్షా 70 వేల రూపాయల బిల్లు వచ్చిందని సర్పంచ్ రంజిత్ అన్నారు.

- మన ఊరు – మన బడి పనులు చేస్తే, నిండా మునిగామని ఆయా గ్రామాల సర్పంచ్‌లు వాపోయారు.
- బిల్లులు తక్కువ వస్తే పూర్తి వివరాలతో రాసిస్తే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంఈఓ బుచ్చానాయక్ సమాధానం ఇచ్చారు. చేసిన పనులకు బిల్లులు చేయడం, జీఎస్టీ, ఇతర ఖర్చులు పోను బిల్లులు వచ్చినట్లు పీఆర్‌ఏఈ ఈశ్వర్ నాయక్ తెలిపారు.
- 10 నెలలుగా చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు నడిమితండా సర్పంచ్ రంజిత్ అన్నారు.
- రెండు బల్బులు, డోర్ లాక్ ఉన్న వారికి వేలాది రూపాయల బిల్లులు వస్తున్నాయని గడిపెద్దాపూర్ ఎంపీటీసీ విఠల్‌రెడ్డి అన్నారు. విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తూ ఇష్టం వచ్చినట్లు మీటర్లు లేవని వేలాది రూపాయల జరిమానాలు వేస్తే పేదలు ఎలా కడతారని ప్రశ్నించారు. విజిలెన్స్‌లో తాను బాధితుడినేనని ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు.
- విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు చేసినప్పుడు పూర్తి వివరాలు తెలుసుకొని జరిమానాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, వైస్ ఎంపీపీ స్వరూప, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, తహసీల్దార్ తులసీరాం, డాక్టర్ అశ్విని, ఏఓ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఐదో రోజుకు చేరిన దీక్షలు


రామాయంపేటలో దీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ మంజూరు చేయాలని డిమాండ్‌చేస్తూ అఖిల పక్షం ఆధ్వర్యంలో రామాయంపేటలో నిర్వహిస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాలు, కులసంఘాల ప్రతినిధులు మద్దతు ప్రకటించారు. తమ సమస్య పరిష్కారమయ్యే వరకు విశ్రమించమని, ఆందోళన ఉధృతం చేస్తామని అఖిలపక్షం నేతలు పేర్కొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


చెక్కును అందిస్తున్న సునీతారెడ్డి

నర్సాపూర్: నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వీరేశం, సుధాకర్‌రెడ్డి, సాయగౌడ్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపాలి


అదనపు కలెక్టర్ రమేశ్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మెదక్ కలెక్టరేట్: ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఆమోదం తెలపాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈమేరకు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి అదనపు కలెక్టర్ రమేశ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాదిగ ఉపకులాలకు న్యాయం జరగాలంటే ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలపాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, అరవింద్, ప్రభాకర్, కృష్ణ, దశరథ్, భిక్షపతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న సుధాకర్ ఎస్‌ఐగా పదోన్నతి పొందాడు. శుక్రవారం పదోన్నతితో పాటు కామారెడ్డి జిల్లాకు బదిలీ అయిన సుధాకర్‌ను తోటి పోలీసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిలప్‌చెడ్ మండలంలో ఎఎస్‌ఐ సుధాకర్ చేసిన సేవలు హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌ఐ మిస్బావుద్దీన్, సిబ్బంది ఉపేందర్, జితేందర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సుందరకాండ నృత్య ప్రదర్శన


నృత్యం చేస్తున్న సోమేశ్వర శివప్రసాదశర్మ

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో శ్రీరామనవమి సందర్భంగా అభయ సీతారామాలయంలో శుక్రవారం రాష్ట్రపతి అవార్డు గ్రహిత సోమేశ్వర శివప్రసాదశర్మ చేసిన సుందరకాండ నృత్యం ఎంతగానో ఆకట్టుకుంది. అభయ సీతారామాలయం 30వ వార్షికోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేకంగా నృత్య ప్రదర్శనను ఏర్పాట్లు చేశారు. అనంతరం దామరంచ భక్తమండలి సభ్యులు భజనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఫణీంద్ర శర్మ, మెట్టురాములు శర్మ, ఆత్మకమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, పురుషోత్తం, జగన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి సహకారం అందిస్తా

కొల్చారం(నర్సాపూర్): గ్రామంలోని విద్యా, వైద్యానికి పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మండలంలోని ఎనగండ్ల సర్పంచ్ దమ్మన్నగారి వీరారెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ మంజులతో పాటు సర్పంచ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరాజు, ఎస్‌ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పెళ్లిరోజు వేడుకలు


కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సుజాత దంపతులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని స్వగృహంలో శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సుజాత దంపతుల పెళ్లిరోజు వేడుకలు బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత అమర్‌సింగ్, యూత్ అధ్యక్షుడు కృష్ణాగౌడ్, మాజీ జెడ్పీటీసీ యాదమ్మరామాగౌడ్, నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, కాంంతారావు, శ్యాం సుందర్‌రావు, లింగం తదితరులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సుజాత దంపతులను సన్మానించి, పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్‌కట్ చేయించారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే పెళ్ళిరోజును పురస్కరించుకొని నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

పాపన్నపేట్(మెదక్): నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దంపతులు శుక్రవారం ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్నారు. పెళ్ళిరోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రైస్ మిల్లర్ శ్రీధర్‌గుప్తా, దుర్గమ్మ ఆలయానికి రూ.50 వేలు నగదు అందజేశారు.


ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

నర్సాపూర్: నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శుక్రవారం తుప్రాన్‌లో సన్మానించారు. కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర అసంఘటిత కార్మిక బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మకు వెండి కిరీటం అందజేత


అమ్మవారికి వెండికిరీటం తేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, పక్కన శ్రీధర్‌గుప్తా

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలోని రేణుకాఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి రూ. లక్ష విలువగల వెండి కిరీటాన్ని జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పైడి శ్రీధర్‌గుప్తా సమర్పించారు. శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సుజాత దంపతులు పెళ్లిరోజు సందర్భంగా కౌడిపల్లిలోని గౌడసంఘం ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి వెండికిరీటం చేయించి సమర్పించినట్లు తెలిపారు. ఆలయ అర్చకుడు సుమన్‌శర్మ ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి కిరీటాన్ని అలంకరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, యూత్ అధ్యక్షుడు చంద్రం కృష్ణాగౌడ్, నాయకులు దుర్గాగౌడ్, శ్రీనివాస్ గుప్తా, మనోహర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఘనంగా బండ్ల ఊరేగింపు



అల్లాదుర్గం(మెదక్): మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో దుర్గమ్మ ఉత్సవాల్లో భాగంగా బండ్లను ఊరేగించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలోని అభయ సీతారామాలయం 30వ వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయం వద్ద భక్తులు బండ్లు, ట్రాక్టర్లను ఊరేగించారు. ఆలయ అర్చకుడు ఫణీంద్రశర్మ, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ పురుషోత్తం, దర్జి సత్యనారాయణ, జగన్, పెంచలయ్య, మోతిలాల్‌గౌడ్, దర్జి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

◆ ఎంపీపీ సమావేశంలో 'సాక్షి' కథనం ప్రస్తావన

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం మండల సర్వసభ్య సమావేశంలో శుక్రవారం మండల విద్యాధికారి బుచ్చ నాయక్ సాక్షిలో వచ్చిన కథనాన్ని ప్రస్తావించారు. ఇటీవల సాక్షి దినపత్రికలో అల్లాదుర్గం బాలుర పాఠశాల సమస్యలపై కథనం రావడంతో చర్యలు తీసుకున్నామని ఎంఈఓ చెప్పారు.

◆ గ్రంథాలయం ప్రారంభం

చేగుంట(తూప్రాన్): మండలంలోని కర్నాల్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాఠశాల గ్రంథాలయం ప్రారంభించారు. హెచ్‌ఎం సత్యనారాయణ, ఎస్‌ఎంసీ చైర్మన్ కృష్ణ, ఉపసర్పంచ్ భూపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ పెంచిన వేతనాలు చెల్లించాలి


వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

మెదక్ కలెక్టరేట్: ప్రభుత్వం తమకు పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీపతిరాజుకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు యాదమ్మ, పద్మ, భూదెమ్మ, నవనీత, మీన తదితరులు పాల్గొన్నారు.

◆ కొనసాగుతున్న ఉత్సవాలు


హోమం నిర్వహిస్తున్న భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో కోదండ రామస్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కోదండరామస్వామికి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్తులున్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం


ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రేగోడ్(మెదక్): రాష్ట్రంలో ఇందిరాక్రాంతి పథం (ఐకేపీ)లో కొన్నేళ్లుగా పని చేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేసి వేతనాలను పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం సంగీత శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా అందోల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించామని చెప్పారు. కార్యక్రమంలో సీసీలు రాములు, కిష్టయ్య, అనుసూజ ఉన్నారు.

పంటల పరిశీలన


రామాయంపేట(మెదక్): వరి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ వసంత సుగుణ

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లిలో సాగవుతున్న వరి పంటను శుక్రవారం రామాయంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) వసంత సుగుణ పరిశీలించారు. అక్కడక్కడ పంటకు తెగులు ఆశిస్తుందని, రైతులు ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఆమెవెంట వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య, రైతులు ఉన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో వరిపంటకు తెగుళ్లు సోకుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు గౌతమి, వందన, ఉత్తమ్ కుమార్ శుక్రవారం మండలంలోని మంగళపర్తి, బండపోసాన్‌పల్లి, ఆరెగూడెం గ్రామాల్లో పర్యటించి పంటలను పరిశీలించారు. కొల్చారం(నర్సాపూర్): మండలంలోని వరిగుంతం గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన మండల వ్యవసాయ అధికారి వరి పంట పొలాలను పరిశీలించారు.

'ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి'

మనోహరాబాద్(తూప్రాన్): మండల స్థాయిలో జరిగే బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహేశ్, నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో శుభం గార్డెన్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. వీరి వెంట వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రంగాయపల్లి సర్పంచ్ నాగభూషణం, నాయకులు ఆంజనేయులు, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ


విజేతలుగా నిలిచిన విద్యార్థులు వీరే

మెదక్ మున్సిపాలిటీ: మూడో ఆసియా లెవెల్ కరాటే పోటీలో జిల్లా విద్యార్థులుల ప్రతిభ కనబర్చినట్లు రెంజుకి షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోవాలో జరిగిన పోటీల్లో భూటన్, నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, తదితర దేశాల నుంచి 3,500 క్రీడాకారులు పాల్గొన్నట్లు చెప్పారు. కరాటే పోటీలకు నవీన్, హరికృష్ణ మాస్టర్స్ మెంటర్స్‌గా వ్యవహరించగా జిల్లా నుంచి పదిమంది విద్యార్థులు పాల్గొని వివిధ కేటగిరీలో పతకాలు సాధించినట్టు పేర్కొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

కలెక్టర్ రాజర్షిషా


కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

మెదక్ రూరల్: అంధత్వ నివారణకు ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మానగర్ గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించారు. శిబిరంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 281 గ్రామపంచాయతీలు, 48 వార్డుల్లో శిబిరాలు పూర్తి చేశామని, ప్రస్తుతం 28 గ్రామాలు, 4 వార్డుల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీరామ్, డాక్టర్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కోతులు, కుక్కల బెడద తొలగించండి


మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న యువకులు

మెదక్ మున్సిపాలిటీ: కోతులు, కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలపై దాడిచేసి గాయపరుస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని, వాటి బెడద తొలగించాలని మెదక్ పట్టణంలోని కోలిగడ్డ వీధి యువకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కోలిగడ్డ వీధికి చెందిన యువకులు మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కమిషనర్‌లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల వీధిలో ఓ మహిళపై కోతులు దాడి చేసి, విచక్షణ రహితంగా కరిచాయన్నారు. దీంతో ఆమె పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్‌కు తరలించాల్సి వచ్చిందని వాపోయారు. పట్టణంలో కోతులు, కుక్కల బెడద నివారణ చర్యలు చేపట్టాలని గతంలో పలుమార్లు విజ్ఞప్తులు చేసినా.. అధికారులు స్పందించడం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు తక్షణమే స్పందించి, పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కోతులు, కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోలిగడ్డ వీధికి చెందిన యువకులు కిశోర్, రేష్, సాయాగౌడ్, అల్లినరేష్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన


చిలప్‌చెడ్(నర్సాపూర్): పోషకాహారంపై ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు, చిన్నారులు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని రజాక్‌పల్లి గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ ప్రోగామ్‌లు జరిగాయని అంగన్‌వాడీ టీచర్ మంగమ్మ అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో కిషోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు సుష్మ, రమా, అంగన్‌వాడీ ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): పోషకాహారం తినడం వల్ల ప్రతీ ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత అన్నారు. ఆయా గ్రామాల్లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని గవ్వలపల్లిలో సర్పంచ్ మంగాదేవి ఆగ్రహారం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాల ప్రముఖ్యతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు, హెచ్‌ఎం శివకుమార్ ఉన్నారు.

అవార్డుల ప్రదానోత్సవానికి నార్సింగి సర్పంచ్‌లు


హైదరాబాద్‌కు తరలిన సర్పంచ్‌లు

రామాయంపేట(మెదక్): హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో నార్సింగి మండలానికి చెందిన సర్పంచ్‌లు పాల్గొన్నారు. నార్సింగి మండలంలో ఆరోగ్య పంచాయతీ కేటగిరీలో భాగంగా నర్సంపల్లి పెద్ద తండా సర్పంచ్ చత్రియా నాయక్, గుడ్ గవర్నెన్స్ పంచాయతీగా నార్సింగి సర్పంచ్ ఎర్రం అశోక్, ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా వల్లూరు సర్పంచ్ ఆనందాస్ మహేశ్వరి ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు సర్పంచ్‌లకు మంత్రి కేటీఆర్ అవార్డులు అందజేశారు. మరికొందరి సర్పంచ్‌లకు త్వరలో జిల్లా కేంద్రంలో అవార్డులు అందించనున్నారు. మండలానికి చెందిన సర్పంచ్‌లు అవార్డులకు ఎంపికైనందున ఎంపీపీ చిందం సబిత, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబు, నాయకులు తౌర్యానాయక్ హర్షం వ్యక్తం చేశారు.

మైనార్టీ లోన్ల ఎంపికలో ఇష్టారాజ్యం

మెదక్ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్ల మండిపాటు


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

మెదక్ మున్సిపాలిటీ: మైనార్టీ లోన్లకు అభ్యర్థులను మున్సిపల్ పాలకవర్గానికి ఎలాంటి సమాచారం లేకుండా నిబంధనల పాటించకుండా ఇష్టారాజ్యంగా ఎంపికలు చేశారంటూ కౌన్సిలర్లు కమిషనర్ జానకీరాం సాగర్, మెప్మా టీఎంసీ సునీతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చంద్రపాల్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ మాట్లాడుతూ.. మైనార్టీలకు ఇచ్చే లోన్ల అభ్యర్థుల ఎంపికలో చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు కనీస సమాచారం ఇవ్వకుండా ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారో చెప్పాలని అధికారులను నిలదీశారు. పట్టణంలో 535మంది దరఖాస్తులు చేసుకుంటే 18 యూనిట్లు మాత్రమే వచ్చాయని, ఈ యూనిట్లకు అభ్యర్థుల ఎంపిక విషయంలో సమాచారం ఇవ్వకపోవడమేమిటని వాపోయారు. అయితే కలెక్టర్ నుంచి 18 మందికి అప్రూవ్ లిస్టు వచ్చిందని సునీతా తెలిపారు. 6వ వార్డు కౌన్సిలర్ వనజ మాట్లాడుతూ.. గత సమావేశంలో కోతులు, కుక్కలతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కమీషనర్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. కాని ఈ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆమె మండిపడ్డారు. కౌన్సిలర్ లలిత మాట్లాడుతూ.. మా వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని వాపోయారు. కౌన్సిలర్ రుక్మిణి మాట్లాడుతూ.. వార్డులో రోడ్లు, మురికి కాల్వలు అధ్వానంగా ఉన్నాయన్నారు. శానిటేషన్ కుంటుపడిపోయిందని కౌన్సిలర్ సమీయొద్దీన్ మండిపడ్డారు. సమావేశంలో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణగౌడ్, జయరాజు, అవారి శేఖర్, భీమరి కిశోర్, మేఘమాల, దొంతిలక్ష్మి, ఆరెళ్ల గాయత్రి, మున్సిపల్ డీఈ మహేశ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

శివ్వంపేట(నర్సాపూర్): జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావుకు శుక్రవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సమక్షంలో శివ్వంపేట మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బీ.రవి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల జర్నలిస్టులు మల్లేశ్, అజీజ్, నటరాజ్‌గౌడ్, వెంకటేష్, రాజు, పోచగౌడ్, బాలేష్, మహేశ్‌గౌడ్, కిషోర్‌గౌడ్, సురేష్, ప్రకాష్, వెంకట్‌స్వామి, వీరేష్ పాల్గొన్నారు.


మంత్రి హరీశ్‌రావుతో మండల జర్నలిస్టులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీ టీం సభ్యులు

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెదక్ పోలీస్ శాఖ షీటీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీం అధికారులు విద్యార్థులకు సైబర్ నేరాలు విస్తరిస్తూ.. ప్రజలను వీటి బారి నుంచి అప్రమత్తంగా ఉండేందుకు కళాశాల, పాఠశాల స్థాయిలో చురుకైన విద్యార్థులను ఎంపిక చేసి సైబర్ నేరాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు టీం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సై బర్ టీం సభ్యులు సత్యనారాయణ, సౌందర్య, టి.దస్తయ్య, ఆంజనేయులు, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం జరీనా సుల్తానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఈ విషయంపై తమ తల్లిదండ్రులకు గ్రామాల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులదేనని ఎస్‌ఐ బాలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక మోడల్ స్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ విఠల్ నాయక్, ఉపాధ్యాయులు, షీ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.